సాక్షి
శ్రీసత్యసాయి జిల్లా

సోమవారం। 23 । జనవరి । 2023



టమాట కిలో రూ.16
కక్కలపల్లి మండీలో ఆదివారం కిలో టమాట ధర గరిష్టంగా రూ.16, కనిష్టంగా రూ.4.50, సరాసరి రూ.10 పలికింది. మార్కెట్‌కు 720 టన్నులు వచ్చాయి.



సజావుగా ప్రిలిమినరీ పరీక్ష
పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం అనంతపురం, గుత్తి రీజియన్లలో సజావుగా జరిగింది. 22,808 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. 8లో

గరిష్టం/కనిష్టం 31.8°/11.2°
జిల్లా పరిధిలో శనివారం చలి తీవ్రత అధికంగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు స్థిరంగానూ, రాత్రి ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగాయి. ఆగ్నేయ దిశగా గాలులు గంటకు 4 నుంచి 6 కిలో మీటర్ల వేగంతో వీచాయి.



పెనుకొండలోని గగన్ మహల్

అనంత ఆణిముత్యాలు

- విభిన్న రంగాల్లో విశిష్ట సేవలు
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా
- సముచితరీతిలో సత్కరించనున్న గగన్‌మహల్ ట్రస్టు
- ఈ నెల 28న పెనుకొండలో 'అనంత ఆణిముత్యాలు' పురస్కారాల ప్రదానోత్సవం

(తోలేటి మహేశ్వరరెడ్డి)
సాక్షి, అనంతపురం డెస్క్:

ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఘన చరిత్ర ఉంది. సారవంతమైన నేలలు, సహజ వనరులకు నిలయం. రాయలేలిన ఈ నేలలో ఒకప్పుడు రతనాలు రాశులుగా పోసి అమ్మారు. కల్లూరు సుబ్బారావు మొదలుకుని పెద్ద వడుగూరు చిన్నపరెడ్డి దాకా ఎందరో త్యాగధనులు స్వాతంత్ర్యోద్యమంలో కీలకపాత్ర పోషించారు. తరిమెల నాగిరెడ్డి, నీలం సంజీవరెడ్డి వంటి వారు రాజకీయంగా సత్తా చాటారు. సత్యసాయి, గణపతి సచ్చిదానంద, ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ లాంటి మహనీయులు ఆధ్యాత్మిక, సామాజిక రంగాల్లో విశిష్ట సేవలందించారు. యోగివేమన, రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ, పుట్టపర్తి నారాయణాచార్యులు, విద్వాన్ విశ్వం తదితర కవులు సాహితీ రంగాన్ని సుసంపన్నం చేశారు. బళ్లారి రాఘవ, కేవీరెడ్డి, దళవాయి చలపతి వంటి వారు 'కళా' నైపుణ్యాన్ని దశదిశలా చాటారు. నేటికీ ఎంతోమంది 'అనంత'వాసులు వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉమ్మడి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్నారు. అలాంటి వారిని గుర్తించి సముచిత రీతిలో సత్కరించే కార్యాన్ని పెనుకొండలోని సాహితీ గగన్‌మహల్ ట్రస్టు కొన్నేళ్లుగా కొనసాగిస్తోంది. ఇప్పటికే ఏడు విడతల్లో అనేక మంది ప్రముఖులను సత్కరించింది. 8వ అనంత ఆణిముత్యాల పురస్కార ప్రదానోత్సవం ఈ నెల 28న శనివారం సాయంత్రం 5గంటలకు పెనుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వైభవంగా నిర్వహించనుంది. ఈ సందర్భంగా విభిన్న రంగాల్లో లబ్ధప్రతిష్టులైన 23 మంది అనంతవాసులకు పురస్కారాలు ప్రదానం చేయనున్నారు. పురస్కార గ్రహీతల వివరాలివీ..

ఏకే ఖాన్



పెనుకొండకు చెందిన అబ్దుల్ ఖయ్యూంఖాన్ (ఏకే ఖాన్) రిటైర్డు ఐపీఎస్ అధికారి. ఉమ్మడి రాష్ట్రంలో పోలీసు శాఖలో పలు హోదాల్లో పనిచేశారు. 2017 నుంచి తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా సేవలందిస్తున్నారు. ఐపీఎస్ అధికారిగా నిబద్ధతతో పనిచేసి ఇండియన్ పోలీస్ మెడల్, ప్రెసిడెంట్ మెడల్ వంటి ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు. ఫుట్‌బాల్, హాకీ తదితర క్రీడల అభివృద్ధికి, సివిల్ సర్వీస్ అభ్యర్థుల శిక్షణకు సహకారం అందిస్తున్నారు.

ఎం.బద్రి నారాయణమూర్తి



ప్రముఖ అంతరిక్ష శాస్త్రవేత్త. ప్రస్తుతం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన మహేంద్రగిరి(తమిళనాడు)లోని ఐపీఆర్‌సీ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అంతరిక్ష నౌకలు నడపడానికి అవసరమైన ద్రవ ఇంధనాన్ని ఈ సంస్థ తయారు చేస్తుంది. తాడిమర్రికి చెందిన బద్రినారాయణమూర్తి ఇస్రో పరిశోధనల్లో కీలకంగా ఉన్నారు. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ఈయన పరిశోధన పత్రాలు ప్రచురితమయ్యాయి. ఇస్రో ఎక్స్‌లెన్స్ అవార్డు కూడా అందుకున్నారు.

వైవీకే మోహన్




అనంతపురానికి చెందిన లెఫ్టినెంట్ జనరల్ వైవీకే మోహన్ సుమారు నాలుగు దశాబ్దాల పాటు రక్షణ శాఖలో వివిధ హోదాల్లో సేవలందించారు. చిట్టచివరగా వెల్లింగ్‌టన్ రక్షణ సేవల స్టాఫ్ కళాశాల కమాండెంట్‌గా 2020 డిసెంబర్‌లో రిటైర్ అయ్యారు. సుదీర్ఘకాలం సేవలందించినందుకు గాను ఇటీవల 'పరమ విశిష్ట సేవా పతకం' అందుకున్నారు. ప్రస్తుతం సికింద్రాబాదులోని ఇంటర్నేషనల్ స్కూల్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ సీఈఓగా వ్యవహరిస్తున్నారు.

ఖండే చిన్న అంజినమ్మ



ధర్మవరంలోని కేశవాపురం నివాసి ఖండే చిన్న అంజినమ్మ తోలుబొమ్మలాట కళాకారిణిగా గుర్తింపు పొందారు. వివిధ సామాజిక అంశాలపై తోలుబొమ్మలాట ద్వారా ప్రజలను చైతన్యపరిచారు. ఈ ప్రాచీన కళ అంతరించిపోకుండా పలువురికి నేర్పిస్తూ, ప్రదర్శనలు ఇస్తూ వస్తున్నారు. 2010లో కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు అందుకున్నారు.

బండి నారాయణస్వామి



అనంతపురం పాతూరుకు చెందిన బండి నారాయణస్వామి ప్రముఖ రచయిత. ఎన్నో కథలు, నవలలు రాశారు. శూద్రపాదం, వీరగల్లు, రంకే, చమ్కీదండ కథా సంపుటాలు పాఠకాదరణ పొందాయి. శప్త భూమి నవలకు 2019లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. దళిత, బహుజన పక్షపాతైన బండి నారాయణస్వామి అభ్యుదయ రచనలతో సమాజాన్ని మేల్కొల్పుతున్నారు.

వాణి కోలా



పెనుకొండకు చెందిన ఈమె ప్రముఖ వెంచర్ క్యాపిటలిస్టు. బెంగళూరు కేంద్రంగా 'కలారి క్యాపిటల్' సంస్థ స్థాపించి ఈ–కామర్స్, మొబైల్ సర్వీసులు, విద్య, వైద్య రంగాలకు సంబంధించిన పలు కంపెనీల్లో పెట్టుబడులు పెట్టారు. ఫోర్బ్స్–2014 జాబితాలోనూ చోటు సంపాదించారు. సుదూర మార్కెట్‌ను అంచనా వేయగల పారిశ్రామిక దార్శనికురాలిగా గుర్తింపు పొందారు.

జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్



గుత్తి పట్టణానికి చెందిన జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్ రాష్ట్ర హైకోర్టు జడ్జిగా పనిచేస్తున్నారు. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగానూ వ్యవహరించారు. నేరసంబంధ న్యాయశాస్త్రంలో, రాజ్యాంగ సంబంధ అంశాల్లో విశేష అనుభవం గల వారు.

డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి



ప్రముఖ గుండె వైద్య నిపుణులు. కర్నూలు మెడికల్ కాలేజీలో కార్డియోథొరాసిక్ సర్జన్‌గా పనిచేస్తున్నారు. వందలాది మంది పేదలకు గుండె శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. కోవిడ్ సమయంలో మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈయన స్వగ్రామం తాడిపత్రి.

విశాల ఫెర్రర్



ఆర్డీటీ మహిళా విభాగం డైరెక్టర్‌గా గ్రామీణ పేద మహిళల సాధికారతకు కృషిచేస్తున్నారు. బాల్య వివాహాలు, గృహ హింస నివారణకు సామాజిక బృందాలు ఏర్పాటు చేశారు. గృహహింస, అక్రమ రవాణా బాధితులకు ఆసరా నిమిత్తం కౌన్సెలింగ్, ఆశ్రయ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు.

డాక్టర్ ప్రసాద్ కైపా



అనంతపురంలో దిగువ మధ్య తరగతి కుటుంబంలో పుట్టి పెరిగిన ప్రసాద్ కైపా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు. పలు దేశాల్లోని కంపెనీల సీఈఓలు, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లకు సైతం శిక్షణ ఇచ్చారు. కాలిఫోర్నియాలోని కైపా గ్రూప్స్ సీఈఓగానూ వ్యవహరిస్తున్నారు. హైదరాబాదులోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ విజిటింగ్ ప్రొఫెసర్‌గా సేవలందించారు. భౌతికశాస్త్రం, కంప్యూటర్ రంగంలోనూ ప్రతిభావంతులు.

డాక్టర్ ఆర్‌ఎస్ మూర్తి



గుత్తి పట్టణానికి చెందిన బ్రిగేడియర్ డాక్టర్ ఆర్ఎస్ మూర్తి భారత సైన్యంలో విలువైన సేవలందించారు. 1969లో సైన్యంలోని మెడికల్ కార్ప్స్‌లో చేరిన ఈయన అనేక క్లిష్ట సమయాల్లో కీలకంగా వ్యవహరించారు. బంగ్లాదేశ్ విమోచన యుద్ధంలో గాయపడిన సుమారు పదకొండు వందలమంది సైనికులకు చికిత్స చేశారు. పూణెలోని ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ కాలేజీ రేడియాలజీ విభాగం హెచ్ఓడీగానూ పనిచేశారు.

ఆచార్య జింకా రంగ జనార్దన



తాడిపత్రికి చెందిన ఆచార్య జింకా రంగ జనార్దన జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (అనంతపురం) వైస్ చాన్స్‌లర్‌గా పనిచేస్తున్నారు. ఇంతకుముందు అనంతపురం, హైదరాబాదు, కాకినాడ జేఎన్‌టీయూల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. 2016–21 మధ్య ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడిగానూ ఉన్నారు. అనంతపురం జేఎన్‌టీయూలో చదివి, అక్కడే వీసీగా నియమితులు కావడం విశేషం.

మఠం వెంకటరావు



బ్యాంకింగ్ రంగంలో అంచెలంచెలుగా ఎదిగారు. అలహాబాద్ బ్యాంకులో అగ్రికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్‌గా 1988లో ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించిన ఈయన ప్రస్తుతం సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓగా వ్యవహరిస్తున్నారు.గుత్తి స్వగ్రామం.

జెడే రాధిక



పెద్దపప్పూరు మండలం సోమనపల్లికి చెందిన రాధిక ప్రముఖ క్రీడాకారిణి. సాఫ్ట్‌బాల్‌లో ఇప్పటి వరకు 30కి పైగా జాతీయ, అంతర్జాతీయ స్థాయి టోర్నీల్లో పాల్గొని సత్తా చాటింది.

మరికొందరు 'ఆణిముత్యాలు'

- కాలే హరిలాల్ నాయక్, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి, నాగినాయనిచెరువు తండా, సోమందేపల్లి మండలం
- జీఆర్ రాధిక, ఐపీఎస్ అధికారిణి (ఎస్పీ, శ్రీకాకుళం), అనంతపురం
- డాక్టర్ శ్రీకాంతం నాగేంద్ర శాస్త్రి, ప్రముఖ సంగీత విద్వాంసులు, చింతలపల్లి, హిందూపురం మండలం
- రాహుల్ సాంకృత్యాయన్, సినీడైరెక్టర్, గుంతకల్లు
- నల్లపాటి రామకృష్ణ, ఆదరణ గ్రూప్ చైర్మన్, రంగాపురం, నార్పల మండలం
- ప్రియాంక సహజానంద, ఫ్యాషన్ డిజైనర్, అనంతపురం
- కళాసాగర్ విజయ్‌కుమార్, నృత్యదర్శకులు, జొన్నలకొత్తపల్లి, ముదిగుబ్బ మండలం
- జి.నాగరాజు, ప్రముఖ చేనేత డిజైనర్, ధర్మవరం
- రాళ్లపల్లి అనంతయ్య, సిప్లాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్, కరుట్లపల్లి, కూడేరు మండలం

స్ఫూర్తి నింపే మహత్తర కార్యక్రమం



"మన జిల్లాలో పుట్టి పెరిగి అత్యంత ప్రతిభావంతులుగా ఎదిగిన వారు ఎందరో ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అలాంటి వారిని గుర్తించి 'అనంత ఆణిముత్యాలు' బిరుదుతో సత్కరించే బహత్తర కార్యక్రమాన్ని కొన్నేళ్లుగా కొనసాగిస్తున్నాం. భావితరాలకు స్ఫూర్తి నింపడమే ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం.ఈ నెల 28న పురస్కారాల ప్రదానోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశాం.
–జి.ప్రతాపరెడ్డి, అధ్యక్షులు, సాహితీ గగన్‌మహల్ ట్రస్టు

న్యూస్‌రీల్

'పీఎంశ్రీ'తో పాఠశాలల అభివృద్ధి



కొడికొండ పాఠశాలలో మౌలిక సదుపాయాలను పరిశీలిస్తున్న సమగ్ర శిక్ష డిప్యూటీ డైరెక్టర్ సూర్యప్రకాష్

చిలమత్తూరు/ పరిగి: పీఎంశ్రీ (ప్రైమ్ మినిస్టర్ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన బోధన అందించడమే లక్ష్యమని సమగ్ర శిక్ష డిప్యూటీ డైరెక్టర్ సూర్యప్రకాష్ పేర్కొన్నారు. పీఎం శ్రీ పథకానికి ఎంపికైన కొడికొండ ప్రాథమిక పాఠశాల, టేకులోడు గురుకుల పాఠశాల, పరిగి మండలం కొడిగెనహళ్లిలోని ఏపీఆర్‌ఎస్, లేపాక్షి మండలం పులమతి జెడ్పీహెచ్ఎస్, కోడిపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన ఆదివారం సందర్శించారు. మౌలిక సదుపాయాలు, బోధన విధానంపై ఆరా తీశారు. పీఎంశ్రీ క్రింద ఎంపికైన పాఠశాలను సీబీఎస్ఈ సిలబస్, డిజిటల్ టెక్నాలజీ ద్వారా మెరుగైన కొడిగెనహళ్లి కార్యక్రమంలో డీఈఓ మీనాక్షి, ఎంఈఓ లక్ష్మీదేవి, ప్రిన్సిపాల్ ఎస్.వి.మురళీధర్‌బాబు పాల్గొన్నారు.

నేటి నుంచి దూరవిద్య పరీక్షలు

అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ దూరవిద్య డిగ్రీ, పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలు సోమవారం నుంచి నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్స్ ప్రొఫెసర్ జీవీ రమణ తెలిపారు. మొత్తం 528 మంది విద్యార్థులు పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం ఆర్ట్స్ కళాశాల, తాడిపత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉరవకొండ మహాత్మ డిగ్రీ కళాశాల, హిందూపురం ఎస్జీ డిగ్రీ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఫిబ్రవరి 2 వరకు దూరవిద్య పరీక్షలు జరుగుతాయన్నారు.

సాక్షి స్పెల్‌బీకి విశేష స్పందన



సాక్షి స్పెల్‌బీ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

అనంతపురం: సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురంలోని విశ్వభారతి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన 'సాక్షి స్పెల్‌బీ' పోటీలకు విశేష స్పందన లభించింది. స్పెల్ బీ పోటీలకు మెయిన్ స్పాన్సర్‌గా డ్యూక్స్, అసోసియేట్ స్పాన్సర్‌గా ట్రిప్స్ ఇంటర్‌నేషనల్ స్కూల్ వ్యవహరించాయి. అనంతపురం, కర్నూలు జిల్లాలకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు కేటగిరీల వారీగా ప్రత్యక్ష పరీక్ష రాశారు. కేటగిరీ –1 (ఒకటి, రెండు తరగతుల విద్యార్థులు)లో 12 మంది, కేటగిరీ–2 (మూడు, నాలుగు తరగతులు)లో 18 మంది, కేటగిరీ–3 (ఐదు, ఆరు, ఏడు తరగతులు)లో 22 మంది, కేటగిరీ–4 (ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల విద్యార్థులు)లో ఏడుగురు పరీక్షలు రాశారు. 'సాక్షి' బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్, హెచ్ఎం ఆయేషా పర్యవేక్షణలో విశేషానుభవం గల ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. పరీక్ష పూర్తయిన తర్వాత విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

SAKSHI
SAKSHI DIGITAL
MEDIA GROUP

SAKSHI SPELL Bee

గ్రామర్‌పై స్పష్టత వచ్చింది



సాక్షి స్పెల్‌బీ కార్యక్రమంలో పాల్గొని ఇంగ్లిష్ గ్రామర్‌పై స్పష్టత వచ్చింది. వాక్య నిర్మాణంలో ఎలాంటి పదాలు వినియోగించాలి? వంటి అంశాలపై అవగాహన వచ్చింది. పద సంపద పెంపొందేలా స్పెల్‌బీ దోహదపడింది. ఇంగ్లిష్ బాషకు సంబంధించిన చాలా అంశాల్లో పూర్తిగా స్పష్టత వచ్చింది.
– అనిక్య సాదిక్, విశ్వభారతి ఇంగ్లిష్ మీడియం స్కూల్, అనంతపురం

పదాల కూర్పుపై పట్టు



సాక్షి స్పెల్‌బీ పోటీల్లో పాల్గొనడంతో ఇంగ్లిష్ గ్రామర్‌పై పట్టు పెరిగింది. ఎలాంటి పోటీల్లో అయినా పాల్గొనవచ్చనే ధైర్యం వచ్చింది. ఇలాంటి ప్లాట్‌ఫామ్‌ను ఇచ్చిన సాక్షి యాజమాన్యానికి ధన్యవాదాలు. గతంలో పదాల కూర్పులో కొంచెం తడబాటు ఉండేది. సాక్షి స్పెల్‌బీ పోటీల్లో పాల్గొని క్రిటికల్ థింకింగ్ మెరుగుపడేలా చేసింది. ఈ కార్యక్రమంతో ఎన్నో అంశాలు నేర్చుకోగలిగాను.
– మన్విక్ సాయిరెడ్డి, ఎడిఫై వరల్డ్ స్కూల్, కర్నూలు

మెలకువలు నేర్చుకున్నా



కఠినమైన పదాలను సులువుగా పూర్తిచేయడానికి మెలకువలు నేర్చుకున్నాను. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన సాక్షి యాజమాన్యానికి అభినందనలు. ఇలాంటి కార్యక్రమాల్లో తరచూ పాల్గొనేలా ప్రోత్సాహమిచ్చారు.
– ఆమోదిని, రిడ్జ్ స్కూల్, కర్నూలు

పద సంపద మెరుగు



స్పెల్‌బీ కార్యక్రమంలో పాల్గొంటే విద్యార్థుల్లో పద సంపద మెరుగవుతుంది. వర్డ్ పవర్‌తో పాటు పదాలు తప్పులు లేకుండా వినియోగించడం, వాక్యనిర్మాణంలో ఎలాంటి పదాలు ప్రయోగించాలనే అంశాలపై స్పష్టత వస్తుంది. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను పెంపొందిస్తాయి.
– రోజా హనీ, రవీంద్ర విద్యా మేధ స్కూల్, కర్నూలు

నేడు 'స్పందన'

పుట్టపర్తి టౌన్: కలెక్టరేట్‌తో పాటు డివిజన్, మండల స్థాయిలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. అర్జీలో ఆధార్, ఫోన్ నంబరు తప్పని సరిగా పొందపరచాలని సూచించారు.

రేపు కదిరిలో జాబ్‌మేళా

కదిరి అర్బన్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం పది గంటలకు కదిరిలోని ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత తెలిపారు. ఈ మేరకు ఆమె ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. హిందూపురం, అనంతపురంలో ఉన్న కేఐఎంఎల్, అపోలో ఫార్మసీ కంపెనీల్లో మొత్తం 160 ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 91822 88465,94909 78868 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

'ఉపాధి'లో ముందంజ

పథకం : ఉపాధి హామీ	
జిల్లాలో మండలాలు	32
గ్రామ పంచాయతీలు	476
జాబ్ కార్డులు	1.27 లక్షలు
రోజుకు సగటు కూలి	రూ.250

- పల్లెల్లో పనులు ప్రారంభం
- ఇప్పటికే 30 వేల మందికి 'ఉపాధి'
- ఐదో స్థానంలో శ్రీసత్యసాయి జిల్లా



రొద్దం మండలం చెరుకూరు వద్ద ఉపాధి పనులు పరిశీలిస్తున్న ఏపీడీ (ఫైల్)

సాక్షి, పుట్టపర్తి: ఉపాధి హామీ పథకం పనుల్లో శ్రీ సత్యసాయి జిల్లా ముందంజలో ఉంది. పనుల కల్పనలో రాష్ట్రంలోని 26 జిల్లాల గణాంకాలు పరిశీలిస్తే శ్రీ సత్యసాయి.. ఐదో స్థానంలో ఉంది. అంతేకాకుండా మహిళా కూలీలకు పనులు కల్పించడంలోనూ ఉన్నత స్థానం సాధించింది. జిల్లాలోని 32 మండలాల్లో 476 పంచాయతీలకు గానూ 455 గ్రామాల్లో పనులు ప్రారంభమయ్యాయి. ప్రతి కుటుంబానికీ వంద రోజుల పని కల్పించే ప్రక్రియలో జిల్లా యంత్రాంగం దూసుకెళ్తోంది. ఇప్పటికే రోజుకు సగటున 30 వేల మంది ఉపాధి పనులకు వెళ్తున్నారు.


అడిగిన వారందరికీ పని..

గ్రామాల నుంచి పొలాలకు మట్టి రోడ్లు, రైతుల పొలాల్లో సరిహద్దు కందకాల తవ్వకం, చెరువుల్లో పూడికతీత పనులు, ఫీడర్ చానళ్లతో పాటు గృహ నిర్మాణ పథకంలో ప్రతి ఇంటికీ ఉపాధి హామీ పథకం ద్వారా 90 రోజుల వేతనం, రోజుకు రూ.250 పైగా కూలి చొప్పున చెల్లిస్తున్నారు. డ్వామా (జిల్లా నీటి యాజమాన్య సంస్థ) ద్వారా అమలు అవుతోన్న ఉపాధి హామీ పథకంలో అడిగిన ప్రతి కుటుంబానికీ 100 రోజుల పని కల్పిస్తున్నారు. అలాగే సచివాలయ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఐదు రకాల భవనాలైన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, డిజిటల్ లైబ్రరీ, పాల సేకరణ కేంద్రాల నిర్మాణాలు చేపట్టారు.

1.27 లక్షల కార్డుల జారీ..

జిల్లా వ్యాప్తంగా 1,27,385 కుటుంబాలకు ఉపాధి హామీ జాబ్ కార్డులు జారీ చేశారు. 2,23,340 మంది పనులకు వెళ్లవచ్చు. తొలివిడతలో 46 వేల మంది కూలీలు అవసరం కాగా.. ఇప్పటికే 30 వేల మంది పనుల్లో పాల్గొన్నారు.

పని దినాల కల్పనే లక్ష్యం



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే టార్గెట్ పని దినాలు పూర్తి చేయడానికి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నాం. వచ్చే మూడు నెలల్లో మరో 25 లక్షల పని దినాలు కల్పించడంతో మరో రూ.60 కోట్లు వేతనాల రూపంలో ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సూచనలతో జిల్లాలో ఉపాధి పనులు దిగ్విజయంగా అమలు చేస్తున్నాం.
– రామాంజినేయులు, డ్వామా పీడీ

సత్యసాయిది వజ్ర సంకల్పం

పుట్టపర్తి టౌన్: అవతార పురుషుడు భగవాన్ సత్యసాయి బాబాది వజ్ర సంకల్పమని ఆంగ్ల అనువాద ప్రసంగీకుడు ప్రొఫెసర్ అనిల్‌కుమార్ అభివర్ణించారు. ఆదివారం పుట్టపర్తి మున్సిపాలిటీలోని ఎనుములపల్లిలోనున్న కాశీ విశ్వేశ్వర ఆలయంలో సత్సంగ్ నిర్వహించారు. ముందుగా ఆలయ వెబ్‌సైట్‌ను రిమోట్ కంట్రోల్‌తో అనిల్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టపర్తి సమీపాన ఎందరో భక్తులు, దాతలు సహకారంతో కాశీ విశ్వేశ్వర ఆలయం అద్భుతంగా రూపుదిద్దుకోవడం ఆనందదాయకం అన్నారు.



మాట్లాడుతున్న ప్రొఫెసర్ అనిల్‌కుమార్

క్లుప్తంగా

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్‌పర్సన్ ఉమామోహన్‌రెడ్డి



రికార్డులను పరిశీలిస్తున్న ఎల్‌ఎం ఉమామోహన్‌రెడ్డి

తాడిమర్రి: గ్రంథాలయాలు విజ్ఞానం అందించే భాండాగారాలని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్ పర్సన్ ఎల్‌ఎం ఉమామోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆమె స్థానిక గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పురాణాలు, ఇతిహాసాలు, చరిత్ర, నవల, కథల పుస్తకాలు, దినపత్రికలు అందుబాటులో ఉంటాయన్నారు. వృద్ధులకు కాలక్షేపం, విద్యార్థులు, నిరుద్యోగులకు విజ్ఞానం లభిస్తుందన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందన్నారు. పాఠకులకు తగినన్ని కుర్చీలు, విద్యుత్, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని గ్రంథాలయాధికారి శీనా నాయక్‌ను ఆదేశించారు.

పోలీసుల తీరును నిరసిస్తూ ధర్నా



పోలీసుస్టేషన్ ముందు ధర్నా చేస్తున్న నార్శింపల్లి గ్రామస్తులు

తాడిమర్రి: మండల పోలీసుల తీరును నిరసిస్తూ నార్శింపల్లివాసులు శనివారం స్థానిక పోలీసుస్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలో పురాతన లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్వహణపై రెండు వర్గాల మధ్య వివాదం నడుస్తోందన్నారు. ఆలయ గుడికట్టుకు చెందిన తలారి బాలు ఆలయంలో టెంకాయ కొట్టడానికి వెళ్తే పూజారిని తోసేసి టెంకాయ కొట్టాడంటూ కేసు నమోదు చేసి, అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిగుబ్బ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కంబగిరి రాముడు సంఘటనా స్థలానికి చేరుకుని వారికి సర్దిచెప్పి ధర్నా విరమింపజేశారు. అనంతరం ఆయన ఎస్‌ఐ డి.లక్ష్మీనారాయణతో కలసి నార్శింపల్లిలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఘటనపై గ్రామస్తులతో విచారించారు.

సజావుగా కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష




అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద అభ్యర్థులను తనిఖీ చేస్తున్న పోలీసులు, కేటాయించిన గదులను సరి చూసుకుంటున్న అభ్యర్థులు



తాడిపత్రిలో పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న అభ్యర్థులు

- 47 కేంద్రాల్లో పరీక్షలు
- 22,808 మంది అభ్యర్థుల హాజరు
- కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమినర్ పరీక్ష ఆదివారం సజావుగా సాగింది. ముందుగా నిర్దేశించిన సమయానికే పరీక్ష మొదలైంది. బీకేఎస్ మండలంలోని వైవీ శివారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, గుత్తిలోని ఏపీ మోడల్ స్కూల్, అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల పరీక్ష కేంద్రాలను ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప పరిశీలించారు. ఏపీఎస్‌ఎల్‌ఆర్‌బీ నిబంధనల మేరకు పరీక్ష ఎలా నిర్వహించాలో ఇన్విజిలేటర్లకు సూచనలు చేశారు. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత జవాబు పత్రాలను స్ట్రాంగ్ రూంకు తరలించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా 47 కేంద్రాల్లో పరీక్ష సజావుగా సాగిందన్నారు. మొత్తం 24,055 మంది దరఖాస్తు చేసుకోగా 22,808 మంది హాజరయ్యారన్నారు. కాపీయింగ్‌కు తావివ్వకుండా డీఎస్పీల నేతృత్వంలో పది ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఆకస్మిక తనిఖీలు కొనసాగించాయన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేశారన్నారు. ఎస్పీతో పాటు ఏఎస్పీ నాగేంద్రుడు, ఇన్‌చార్జ్ డీఎస్పీ మహబూబ్‌బాషా, త్రీటౌన్ సీఐ కత్తి శ్రీనివాసులు ఉన్నారు.

మైనాస్వామికి అరుదైన గుర్తింపు



మైనాస్వామికి ప్రశంసా పత్రం అందజేస్తున్న దృశ్యం

గోరంట్ల: మండలంలో కరావులపల్లికి చెందిన పాత్రికేయుడు, పురావస్తు పరిశోధకుడైన మైనాస్వామికి అరుదైన గుర్తింపు లభించింది. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అంతర్జాతీయ సంస్థ ఆయనను ప్రశంసాపత్రంతో సత్కరించింది. ఈ మేరకు శనివారం బెంగళూరులోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో బుక్ ఆఫ్ రికార్డ్ కర్ణాటక ఉపాధ్యక్షులు వసంత కవిత ప్రశంసాపత్రం అందించారు. మైనాస్వామి రచించిన 'విజయనగర సామ్రాజ్య వైభవానికి ప్రతీక లేపాక్షి' అనే పుస్తకానికి గుర్తింపుగా సత్కరించినట్లు నిర్వాహకులు తెలిపారు.

వైభవం.. బ్రహ్మ రథోత్సవం





ప్రత్యేక అలంకరణలో అమ్మవారు, బ్రహ్మ రథోత్సవంలో భక్తజన కోలాహలం, ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామిని సత్కరిస్తున్న గ్రామస్తులు

మడకశిరరూరల్: మండలపరిధిలోని కల్లుమర్రి గ్రామ సమీపంలో వెలసిన వీరకేతమ్మ అమ్మవారి బ్రహ్మరథోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. వేకువజామున ఆలయంలో అభిషేకం, తోమాల పూజ, నాగదేవత హోమం, చండీయాగం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మవారి బ్రహ్మరథోత్సవాన్ని ప్రారంభించారు. వందలాది మంది భక్తులు ఉత్సవంలో పాల్గొని రథాన్ని లాగారు. మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి రథోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆయనను ఘనంగా సన్మానించి ప్రసాద వినియోగం చేశారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో సాగాలి

- ఆర్డీఓ భాగ్యరేఖ

పుట్టపర్తి టౌన్: దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సాయిఆరామంలో జిల్లా దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఆర్డీఓ భాగ్యరేఖ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వికలత్వం శరీరానికే గానీ మనసుకు కాదన్నారు. దివ్యాంగులైనా ఎంతో మంది ఉన్నత శిఖరాలు అధిరోహించారన్నారు.అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని జీవితంలో రాణించాలని సూచించారు. 2016–దివ్యాంగుల చట్టంపై అవగాహన పెంచుకుని సౌకర్యాలు పొందాలన్నారు. సదరం స్లాట్‌లో న్యాయం జరిగేలా చూస్తామన్నారు. దివ్యాంగులకు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు షఫీ, దివ్యాంగుల ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఐకమత్యంతో ఉంటూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. దివ్యాంగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. పుట్టపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగిరెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు ఉచితంగా న్యాయ సేవలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం పలువురు దివ్యాంగులకు వీల్‌చైర్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీఓ భాగ్యరేఖ

ఉమర్ ఫారూక్‌కు 'గిడుగు' పురస్కారం

హిందూపురం టౌన్: పట్టణానికి చెందిన ముస్లిం నగారా అధ్యక్షుడు ఉమర్‌ఫారూక్ గిడుగు రామ్మూర్తి జాతీయ సాహితీ పురస్కారం అందుకున్నారు. శనివారం రాత్రి హైదరాబాద్‌లోని శంకరం వేదిక హాల్‌లో గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్, శంకరం వేదిక సంయుక్తంగా గిడుగు రామ్మూర్తి 83వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమర్‌ఫారూక్ రాసిన 'నేనూ ఈ దేశపు మూలవాసినే' అనే దీర్ఘ కవితకు, అలాగే సాహిత్యంలో ఆయన చేస్తున్న సేవలకు గుర్తుగా గిడుగు రామ్మూర్తి జాతీయ పురస్కారం అందించారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు గిడుగు కాంతికృష్ణ, కళారత్న బిక్కి కృష్ణ, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి తదితరుల చేతుల మీదుగా ఆయన పురస్కారం అందుకున్నారు. అనంతరం జస్టిస్ రాధారాణి చేతుల మీదుగా 'నేనూ ఈ దేశపు మూల వాసినే' దీర్ఘ కవితా పుస్తకాన్ని ఆవిష్కరించారు.



గిడుగు రామ్మూర్తి జాతీయ సాహితీ పురస్కారం అందుకుంటున్న ఉమర్‌ఫారూక్

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ముస్తాబు


- ఈ నెల 29 నుంచి బుక్కరాయసముద్రం కొండమీదరాయుడి బ్రహ్మోత్సవాలు
- ఫిబ్రవరి 5న రథోత్సవం

బుక్కరాయసముద్రం: ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన క్షేత్రాల్లో ఒక్కటైన కొండమీదరాయుడి బ్రహ్మోత్సవాలకు దేవరకొండ ముస్తాబవుతోంది. మాఘ మాసంలో ఇక్కడి శ్రీవారిని దర్శించుకుంటే కోర్కెలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. ఈ క్రమంలో ఏటా మాఘమాసంలో బుక్కరాయసముద్రంలో కొండమీదరాయుడి తిరునాల అంగరంగా వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది పది రోజుల పాటు సాగే బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

29న ప్రారంభం..

కొండమీదరాయుడి బ్రహ్మోత్సవాలు ఈ నెల 29 నుంచి ప్రారంభం కానున్నాయి. అనంతరం సాయంత్రం బుక్కరాయసముద్రంలోని లక్ష్మీనారాయణస్వామి ఆలయం నుంచి స్వామి ఉత్సవ మూర్తులను కొండపైకి చేరుస్తారు.

- 30న ఉదయం 8 గంటలకు దేవరకొండపై ఉత్సవ మూర్తులకు పుణ్యాహవచనం, హోమాలు, గరుడ ఆహ్వాన పూజ, ధ్వజారోహణంతో ఉత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. అనంతరం సాయంత్రం 8 గంటలకు శ్రీవారి పుష్పపల్లకీ సేవ ఉంటుంది.
- 31న ఉదయం విశేష పూజలు, ప్రత్యేక అలంకరణలు ఉంటాయి. రాత్రి 8 గంటలకు సింహ వాహనంపై దేవేరులతో కలసి శ్రీవారు దర్శనమివ్వనున్నారు.
- ఫిబ్రవరి 1న రాత్రి శేష వాహనోత్సవం ఉంటుంది.
- 2వ తేదీ రాత్రి 8 గంటలకు హనుమద్వాహనంపై శ్రీవారు ఊరేగనున్నారు.
- 3న రాత్రి 8 గంటలకు గరుడ వాహన సేవ ఉంటుంది.
- 4న రాత్రి 8 గంటలకు శ్వేతగజ వాహనంపై శ్రీవారిని ఊరేగిస్తారు.
- 5వ తేదీ వేకువ జాము 4 గంటలకు బుక్కరాయసముద్రంలోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా శ్రీవారి కల్యాణోత్సవం ఉంటుంది. అనంతరం ఉదయం 11.30 గంటలకు సూర్యప్రభ వాహనంపై దేవేరులతో కలసి శ్రీవారు ఊరేగనున్నారు. మధ్యాహ్నం వేలాది భక్తుల గోవింద నామస్మరణ మధ్య బ్రహ్మరథోత్సవాన్ని నిర్వహించనున్నారు.
- 6వ తేదీ రాత్రి 7 గంటలకు అశ్వ వాహన సేవ, 7వ తేదీ ఉదయం 7 గంటలకు తీర్థవాది వసంతోత్సవం ఉంటాయి. అదే రోజు రాత్రి 7 గంటలకు హంస వాహనంపై భక్తులకు శ్రీవారు దర్శనమిస్తారు.

కొండపై వెలసిన వేంకటేశ్వర స్వామి మూలవిరాట్, దేవరకొండపై వెలసిన ఆలయం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

హిందూపురం: హిందూపురం–లేపాక్షి మార్గమధ్యలో పూలకుంట వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన మేరకు.. బూపసముద్రంకు చెందిన మూర్తి (24) బైకులో హిందూపురం వైపు వెళ్తుండగా బొలెరో వాహనం ఢీకొంది. తలకు బలమైన గాయాలు కావడంతో ఆయన అక్కడిక్కడే మృతి చెందాడు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ చదువు మధ్యలో ఆపేసిన లేదా ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్ డిగ్రీ, డిప్లొమా, B.Tech., BCA, MCA పాస్ అయ్యే ఛాన్స్ కలదు. Cont: G.మురళి, 9030661651, అనంతపురం. [A-292]

శేఖర్ కోచింగ్ సెంటర్

■ 10th/ఇంటర్ ఫెయిల్, హాస్టల్ కలదు. శేఖర్ కోచింగ్ సెంటర్, C/o. PRK జూనియర్ కాలేజ్, 3వ రోడ్డు, Opp. G.R. ఫంక్షన్ హాల్, ATP. సెల్: 9440045441. [A-7971]

DISTANCE EDUCATION

■ కమల్‌సాయి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా UG కోర్సెస్ BA, B.Com, B.Sc., B.Li.Sc) & PG కోర్సెస్ (M.A., M.Com, M.Sc, MBA, M.Li.Sc) & Open 10th & Inter & B.Ed అడ్మిషన్స్. సప్తగిరి సర్కిల్, ATP. ఫోన్: 83282 79245 [V-5614]

REAL ESTATE

PLOT FOR SALE

■ HIGHWAY COUNTY, Beside APS Warehousing Godowns, near SVIT, NH 44, AHUDA approved plots for sale. 9392183377, 9281024684, 9391756322. [A-275]

■ GREEN COUNTY, Rapthadu, NH 44, AHUDA approved open plots for sale. Cont: 9392183377, 9281024684, 9391756322. [A-276]

■ GMR COLONY, Alamuru Road, Anantapur. AHUDA approved open plots for sale. Cont: 9392183377, 9281024684, 9391756322. [A-277]

■ ATP–బళ్ళారి బైపాస్, SKANDA వెండర్ దగ్గర, రోడ్డి 2వ బిట్, AHUDA వెంచర్‌లో 3 సెంట్లు అమ్మకానికి కలదు. (1 సెంటు 3,30,000/– Negotiable) సెల్: 9885992991, 9030515722. [A-752486]

SERVICES

■ పర్సనల్, బిజినెస్, ప్రాపర్టీ, ల్యాండ్స్ & వ్యవసాయ భూములపై మార్టిగేజ్ చేసుకొని అతి తక్కువ వడ్డీకి, వారం రోజులలో రుణం ఇవ్వబడును. ఏజెంట్స్ కావలెను. సంప్ర।। 7893035286, 8901923173. [W-775803]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521 [B-2284]

BUSINESS OFFER

■ We Super Stockist of FMCG Products of Masalas & Deserts is looking for District wise Distributors in TS & AP. www.mleps.in Cont: 70329 43367 [Y-748948]

CHANGE OF NAME

■ I, MARELLA NARAYANASWAMY (Old Name), Need correction of my name in my Daughter Passport (MANDA MADHAVI Passport bearing No. H9803196) from MARELLA NARAYANASWAMY to MARELLA CHINNA NARAYANASWAMY R/o 9-212, Amidala Street, Pamidi (T), Anantapur (D), A.P. As per my Aadhaar card (9643 9852 6586), Henceforth my name known as MARELLA CHINNA NARAYANASWAMY. [A-6032]

WANTED

■ అనంతపురంలోని పేరుగాంచిన జూనియర్ కాలేజ్ నందు పనిచేయుటకు లెక్చరర్స్ (All Subjects), ట్యూటర్స్, వార్డెన్స్, PROలు కావలెను. సెల్: 9866117303, 9908829351. [A-7612]

■ న్యూస్ ఛానల్ నందు పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, రిపోర్టర్లు, యాంకర్లు (షి టీమ్ రిపోర్టర్లు) కెమెరా మెన్స్ కావలెను. CEO - సంప్ర: 9059101073. [C-781288]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-779856]

■ అనంతపురం జిల్లా గార్లదిన్నెలో ఉన్న ఎడ్యుకేషనల్ సర్వీస్ Officeలో టెలికాలర్స్‌గా Work చేయడానికి Females కావలెను. సంప్ర।। సెల్: 7675099725. [A-2288]

■ ATP ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు టెలికాలర్స్ (F) Q: 10th or Inter, Software Project నందు పనిచేయుటకు (M/F) Q: Any డిగ్రీ. Well Communications in English. Cont: 9000401967. [A-287]

■ శ్రీవిజయ ట్రాక్టర్ ఏజెన్సీస్, ATP నందు సర్వీస్ అడ్వైజర్స్ (మెకానికల్ / డిప్లొమా / B.Tech.), అకౌంటెంట్ (Tallyతో పాటు సిస్టమ్ ఆపరేటింగ్ నాలెడ్జ్). సంప్ర।। సెల్: 9441190089, 8465066566. [A-752481]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి3500/– సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1190552]

■ Wanted Field Executives to work in Banking sector. Good Salary + Incentive + Petrol Allowance. Contact time : 10 am to 6 pm. Ph : 79013 33864, 75691 52824 [V-775084]

■ Opportunity For Managers with good pay in Naturals salon, Sai Nagar, Anantapur. Contact : 8096000222 [H-792780]

■ Wanted Bank Part time Field verification Executives: Hindupuram, Madakasira, Kadiri, Penukonda, Contact No: 72888 03402, 90307 43622. [NA-10422]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఫ్రీ వసతి + భోజనం, జీ. 18k. ఏజెంట్ కమీషన్ 3k. ఫోన్ : 9640259888, 9640198899. [H-786821]

ప్రకటన గోరంత ! స్పందన కొండంత !!

4 లైన్లు రూ. 270/–

అదనపు లైను రూ. 60/–

ప్రతి 3 ప్రకటనలకు 1 ప్రకటన ఉచితం

ANANTHAPURAMU : 9010567770, 9492288307, 9010588846, 9243295650
DHARMAVARAM : 9912220726, 9912220727
HINDUPUR : 9912220723, 9705346587
GUNTAKAL : 9010223701
TADEPATRI : 9912220722
MADAKASIRA : 9010200238
KADIRI : 9010593486
RAYADURG : 9010470185

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మేల్కొలుపులో మలుపులెన్నో!



మసీదులో అజా ఇస్తున్న మౌజన్



దేవాలయంపై ఏర్పాటు చేసిన మైకు



చర్చిలో నుంచి గంట శబ్దం వినిపించేలా ఏర్పాట్లు

- రాతియుగంలో సూర్యుడి నీడ ద్వారా సమయం లెక్కలు
- ఒకప్పుడు కోడి కూతతో నిద్రలేచే జనం
- మసీదుల్లో ప్రార్థనలు, ఆలయాల్లో భక్తిపాటలతో టైం అంచనా
- అలారం క్లాక్‌ల పరిచయంతో కొంత మార్పు
- కాలానికనుగుణంగా నేడు ఎన్నో సాధనాల సహకారం
- పూర్తిగా మారిపోయిన జీవనచక్రం

మానవ గమనంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇంకా సంభవిస్తూనే ఉన్నాయి. ఒకప్పుడు కుగ్రామాల్లో ప్రశాంత జీవనం గడిపిన మానవుడు నేడు గ్రామాలు, పట్టణాలు తేడా లేకుండా గజిబిజి జీవితానికి అలవాటుపడ్డాడు. తనను తాను మరచి పోతున్న కాలంలో ముందుకు సాగుతున్నాడు. సిటీ జీవితానికి అలవాటు పడిన వారికైతే రాత్రి పగలు తేడా లేకుండా పోయింది.జీవితం షిఫ్టుల మయమైంది. కాలం మారినట్లుగానే ఎన్నో ఏళ్లుగా మానవుడిని మేల్కొలిపిన సాధనల్లోనూ మార్పులు వచ్చాయి.

పుట్టపర్తి అర్బన్: నేడు అందుబాటులో ఉన్న గడియారాలు, సెల్ ఫోన్లు ఒకప్పుడు ఏ ధనవంతుల వద్దో తప్పిస్తే చాలామంది వద్ద ఉండేవి కావు.మరి అప్పట్లో సమయం ఎలా తెలుసుకునే వారంటే సూర్యుడి గమనాన్ని అంచనా వేయడం ద్వారానే. మన తాతలు, ముత్తాతల కాలంలో నీడను చూసి సమయం ఇంత అని లెక్కగట్టేవారు. జీవన గమనంలో చోటుచేసుకున్న మార్పులతో ఎన్నో సాధు జీవులు మానవుడికి దగ్గరయ్యాయి. అలా తనకు అలవాటైన కోడి ద్వారా మేల్కొనే విధానం మన పూర్వీకులకు అబ్బింది. మొదటి కోడి కూత వినబడిందంటే టైం ఇంత అయిందని అంచనాకొచ్చి నిద్ర నుంచి లేచి రోజువారీ పనులకు ఉపక్రమించే అలవాటు మొదలైంది.

మేల్కొలిపే భక్తి గీతాలు..

గ్రామాలు, పట్టణాలు తేడా లేకుండా ప్రతి చోటా శివాలయం, రామాలయం, దుర్గామాత ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం తదితర గుడులు దర్శనమిస్తాయి. ఇందులో తెల్లవారు జామున సుప్రభాత సేవల్లో భాగంగా పలు భక్తి గీతాలను మైకుల ద్వారా వినిపిస్తున్నారు. దీంతో పెద్ద సంఖ్యలో హిందువులు తెల్లవారిందని లేచి దైనందిన జీవితంలోకి ప్రవేశిస్తున్నారు.

మసీదుల్లో అజా నమాజ్..

ముస్లింల జనాభా అధికంగా ఉన్న గ్రామాలు, పట్టణాల్లో రోజూ 5 సార్లు అజా ఇస్తూ ప్రజలకు సమయాన్ని తెలియజేస్తూ ఉంటారు. తెల్లవారు జామున అజా ప్రారంభమైందంటే అప్పుడు 5.45 గంటలైందన్న మాట. ఇప్పటికీ తెల్లవారుజామున అజా మొదలైందంటే సమయం ఇంతే అని చెబుతారంటే ఎంతగా ఈ విధానాన్ని గమనించేవారో అర్థం చేసుకోవచ్చు.

చర్చిల్లో..

క్రిస్టియన్లు అధికంగా ఉండే గ్రామాలు, పట్టణాల్లో చర్చిలను నిర్మించారు. ఈ చర్చిల్లో గంటకు ఓ సారి బెల్‌ను మోగిస్తూ సమయాన్ని తెలియజేయడంతో పాటు గీతాలతో ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందిస్తుంటారు. ఉదయం 5 గంటలకు ప్రారంభమయ్యే గంటల సవ్వడి ప్రతి గంటకు ఓ సారి వినిపిస్తుంది. గంటకు ఒకసారి, రెండు గంటలకు రెండు సార్లు మోగుతుంటుంది. దీంతో గ్రామాల్లోనే గాక పొలాల్లో పని చేసుకునే రైతులు, కూలీలకు సైతం సమయం ఇంతే అని తెలిసిపోతుంది. దీంతో పనుల ప్రారంభం, ముగింపు సులభమవుతోంది.

మారిన జీవనం.. సాంకేతికమయం

రోజులు గడిచిన కొద్దీ కొత్తకొత్త ఆవిష్కరణలు అందుబాటులోకి వచ్చాయి. ఈ క్రమంలోనే మేల్కొలిపే విధానాల్లోనూ మార్పులు సంభవించాయి. ఉదయం నుంచి రాత్రి వరకూ తీరిక లేకుండా సాగుతున్న జీవితాలకు వాచీలు, గోడ గడియారాలు, అలారం, సెల్‌ఫోన్ తదితర సాధనాలు అక్కరకొచ్చాయి. ఒకప్పుడు మానవుడి కాలంతో పెనవేసుకుని పోయిన నాటు కోళ్ల అరుపులు మెల్లిమెల్లిగా కనుమరుగవుతున్నాయి. పట్టణాలు, నగరాల్లో అయితే ఈ శబ్దమే వినిపించడం లేదు. ఏదేమైనా ఒకప్పుడు ఉన్న పరిస్థితులు నేడు పూర్తిగా మారిపోయాయంటే అతిశయోక్తి కాదు.